ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5



మహబూబ్‌నగర్

జిల్లా వార్తలు

ఉష్ణోగ్రతలు | గరిష్ఠం : 28.0 | కనిష్ఠం : 16.0

సోమవారం 1 జనవరి 2024



మహబూబ్‌నగర్‌లోని ఓ కళాశాలలో ఆనందోత్సాహాల మధ్య కేక్ కట్ చేస్తున్న విద్యార్థినులు



మహబూబ్‌నగర్‌లోని మాడ్రన్ బేకరీ వద్ద కేక్‌లు కొంటున్న జనం

న్యూ జోష్

ఘనంగా కొత్త సంవత్సరం వేడుకలు

- సంబురాల్లో మునిగి తేలిన జనం
- కేక్‌ల కోసం బేకరీల వద్ద బారులు
- కిటకిటలాడిన మద్యం దుకాణాలు
- ఘుమఘుమలాడిన నాన్‌వెజ్
- వేడుకలకు పోలీస్ బందోబస్తు

మహబూబ్‌నగర్, డిసెంబరు 31: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రజలు 2023కు గుడ్‌బై చెప్పి, 2024కు ఘన స్వాగతం పలికారు. డిసెంబరు 31ని పురస్కరించుకుని పెద్ద ఎత్తున సంబురాలు చేసుకున్నారు. అసలే ఆదివారం కావడంతో మందు, మాంసంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే న్యూ ఇయర్ సందడి కనిపించింది. ఈ సందర్భంగా బేకరీలను అందంగా ముస్తాబు చేశారు. బెలూన్‌లు, విద్యుద్దీపాలతో అలంకరించారు. పాటలు పెట్టి, వినియోగదారులను ఆకర్షించారు. రకరకాల డిజైన్లతో కేక్‌లను విక్రయించారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని పలు బేకరీల ముందు స్టాళ్లను ఏర్పాటు చేసి, అమ్మారు. గడియారం చౌరస్తా, న్యూటౌన్, పద్మావతీ కాలనీ, భగీరథ కమాన్ ప్రాంతాల్లోని బేకరీల్లో కేక్‌ల కోసం జనం సాయంత్రం ఆరు గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు ఎగబడ్డారు. దాంతో ఆయా ప్రాంతాలలో ట్రాఫిక్ స్తంభించింది. మద్యం దుకాణాలు సాయంత్రం నుంచే రద్దీగా మారాయి. దాబాలు బంద్ కావడంతో బార్‌లు కిటకిటలాడాయి. రాత్రి ఎనిమిది గంటల తరువాత జిల్లాలోని అన్ని మద్యం దుకాణాల వద్ద మందుబాబుల హడావిడి కనిపించింది. జిల్లా కేంద్రంలో కొత్తగా ఏర్పాటైన లిక్కర్‌మార్ట్‌కు మందుబాబులు పోటెత్తారు. మద్యం విక్రయాలు పెద్దఎత్తున సాగాయి. పర్మిట్ గదుల్లో టేబుళ్ళు దొరకని పరిస్థితి నెలకొంది. గ్రామాలలో బెల్ట్ దుకాణాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. మద్యం ప్రియులు ముందుగానే జిల్లా కేంద్రం, జడ్చర్లలోని హోటల్స్ లాడ్జీల్లో గదులు బుక్ చేసుకున్నారు. చలికాలం కావడంతో శివారు ప్రాంతాలు.. గ్రామీణ ప్రాంతాల్లో జనం చలి మంటలు వేసుకుని దావత్‌లు చేసుకున్నారు.

మాంసం విక్రయాల జోరు

కొత్త సంవత్సరం వేడుకల నేపథ్యంలో మటన్, చికెన్ దుకాణాల వ్యాపారం జోరుగా సాగింది. అసలే ఆదివారం కావడంతో మాంసం విక్రయాలు పెద్దఎత్తున సాగాయి. జిల్లా కేంద్రంలో అడుగడుగునా చికెన్, మటన్ వంటకాల దుకాణాలు వెలిశాయి. జనం అధిక సంఖ్యలో వచ్చి కొనుగోలు చేశారు. రహదారులపై నాన్‌వెజ్ వంటకాలు ఘుమఘుమలాడాయి.

హ్యాపీ న్యూఇయర్

సరిగ్గా 12 గంటలకు కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టడంతో జనం హ్యాపీ న్యూ ఇయర్ అంటూ వేడుకలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



కేక్ తీసుకొని వెళ్తున్న మహిళ

పాలమూరు పట్టణంలో బాణసంచా కాల్చి, వేడుకలు జరుపుకున్నారు. కళాశాలల్లో విద్యార్థులు సంబురాల్లో మునిగితేలారు. అపార్ట్‌మెంట్‌లు, కాలనీలో వేడుకలు అంబరాన్నంటాయి.

డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలు

న్యూ ఇయర్ సందర్భంగా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్‌శాఖ గట్టి చర్యలు తీసుకుంది. సాయంత్రం నుంచే జిల్లా వ్యాప్తంగా పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించారు. పోలీసుల ముందస్తు హెచ్చరికతో తాగి రోడ్లపైకి వచ్చే వారి సంఖ్య తగ్గింది. డీజేలకు అనుమతి లేకపోవడంతో వేడుకల్లో కొంతవరకు జోష్ తగ్గింది.



కేక్‌లు కొనేందుకు ఎగబడ్డ జనం



మహబూబ్‌నగర్‌లోని లిక్కర్‌మార్ట్‌లో మద్యం కొంటున్న వ్యక్తులు

అప్పుల కుప్పగా రాష్ట్రం

- ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి



గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి జూపల్లి

వీపనగండ్ల/పాన్‌గల్/చిన్నంబావి, డిసెంబరు 31: ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిందని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలం సంగినేనిపల్లి గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని మంత్రి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ముందు సోనియమ్మ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని చెప్పారు. రెండువేల పింఛన్ వస్తున్న వారికి రూ.4,000 ఇస్తామన్నారు. విద్యాభివృద్ధి కోసం ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామన్నారు. ఆరోగ్యశ్రీని రూ.ఐదు లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామన్నారు. కర్నూల్ ఆస్పత్రులకు వెళితే పథకం వర్తించదన్నారు. ఆరోగ్య సేవల కోసం సలహాలు, సూచనలు ఇచ్చేందుకు కొల్లాపూర్ ఆఫీస్ దగ్గర ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఉమ్మడి మండలంలో జూరాల, భీమా ఆయకట్టుకు పుష్కలంగా సాగునీరు అందించేందుకు సింగోటం, గోపాల్‌దిన్నె రిజర్వాయర్ అనుసంధాన కాలువను పూర్తి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన లక్షల రూపాయల నిధులు దుర్వినియోగం అయ్యాయని గ్రామస్థులు మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ విషయమై పరిశీలించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌ను ఆదేశించారు. సంక్షేమ పథకాల అమల్లో అవినీతి, అక్రమాలు జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు మాధురి కిరణ్‌గౌడ్, సర్పంచు మౌలాలి, సింగిల్ విండో చైర్మన్ రామన్‌గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు, నారాయణరెడ్డి, బాల్‌రెడ్డి, రాంరెడ్డి, ఎత్తం కృష్ణయ్య, చిన్నారెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

- మంత్రి తన స్వగ్రామం చిన్నంబావి మండలం పెద్ద దగడలో తిరుమలానంద స్వామిని దర్శించుకున్నారు. గ్రామ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.

అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరణ

పాన్‌గల్ మండలం మాధవరావుపల్లి గ్రామంలో కేతేపల్లి గ్రామానికి చెందిన చిన్న నరసింహ సహకారంతో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ వెంకటేష్‌నాయుడు, మాజీ జడ్పీటీసీ రవికుమార్, సింగిల్ విండో వైస్ చైర్మన్ ముంత భాస్కర్‌యాదవ్, సర్పంచు సునీత పాల్గొన్నారు.

సుప్రీం కోర్టు స్టాండింగ్ కౌన్సిల్

న్యాయవాదిగా గద్వాల వాసి

- నియమించిన రాష్ట్ర ప్రభుత్వం



అయిజ, డిసెంబరు 31: జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ మండలం చిన్నతాండ్రపాడు గ్రామానికి చెందిన శ్రవణ్‌కుమార్ సుప్రీమ్ కోర్టులో స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా నియమితులయ్యారు. మొదట అయిజ మండల జర్నలిస్టుగా పనిచేసిన ఈయన ఢిల్లీలో ఓ టీవీ ఛానల్ ప్రత్యేక ప్రతినిధిగా పని చేశారు. అదే క్రమంలో లా పూర్తి చేసి, సుప్రీమ్ కోర్టులోనే ప్రాక్టీస్‌ను కొనసాగించారు. ప్రజా ప్రయోజన వాజ్యాల ద్వారా ఈ ప్రాంతంలోని ఎన్నో సమస్యలపై సుప్రీమ్ కోర్టులో వాదించి, బాధితులకు న్యాయం చేశారు. ఇతని ప్రతిభను గుర్తించిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సుప్రీమ్ కోర్టులో రాష్ట్ర ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా నియమించింది. ఆయన నియామకం పట్ల మండలంలో బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుకున్నారు.

గుర్తు తెలియని శవం లభ్యం

- వనపర్తి జిల్లా కొత్తకోట మండలం పాలెం శివారులో గుర్తింపు

కొత్తకోట, డిసెంబరు 31: వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలోని పాలెం గ్రామ శివారులోని జాతీయ రహదారి పక్కన ఉన్న కల్వర్టు కింద గుర్తు తెలియని శవం ఆదివారం లభ్యమైందని ఎస్సై మంజునాథ్‌రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. పాలెం గ్రామానికి చెందిన కొందరు రైతులు కల్వర్టు కింద మృతదేహం ఉన్నట్లు తమకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా మృతుడు 30 - 35 సంవత్సరాల వయస్సు ఉన్న వ్యక్తి అని, రెండు మూడు రోజుల కిందట మృతి చెంది ఉంటాడని తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై చెప్పారు.

నెట్టెంపాడు కాల్వకు గండి

- ఆదివారం అర్ధరాత్రి తెగిన 107 ప్యాకేజీ కెనాల్
- నీరు పారి పంట పొలాలకు నష్టం



మల్లంపల్లి శివారులో కాల్వకు గండి పడి వృథాగా పోతున్న నీరు

గట్టు, డిసెంబరు 31: జోగుళాంబ గద్వాల జిల్లాలోని నెట్టెంపాడు ప్రాజెక్టులో భాగమైన 107 ప్యాకేజీ కాలువకు ఆదివారం అర్ధరాత్రి గండి పడి, నీరంతా వృథాగా పోయింది. మల్లంపల్లి శివారులో బల్గెర దగ్గర గల ఈ కాల్వ ద్వారా బల్గెర, ఇందువాసి, ఛమాన్‌ఖాన్‌దొడ్డి తదితర గ్రామాల రైతుల పొలాలకు నీరు పారుతోంది. కాల్వకు గండి పడటంతో కాల్వ కింద ఉన్న పంట పొలాలు కోతకు గురై, నష్టం వాటిల్లిందని రైతులు చెప్పారు. కాల్వకు గండి పడిన విషయం అధికారులకు ఆదివారం ఉదయం తెలియడంతో కాలువకు నీటి సరఫరాను నిలిపేశారు. నీరు ఓవర్ ఫ్లో కావడం వల్ల గండి పడిందని రైతులు చెబుతున్నారు. నీరు ఓవర్ ఫ్లో కావడం వల్ల గండి పడిందా? లేక నాణ్యత లోపంతోనా? లేదంటే ఇందువాసి గ్రామానికి నీటిని తీసుకెళ్లడానికి చేస్తున్న ప్రయత్నాల వల్ల గండి పడిందా? అన్నది అధికారులు తేల్చాల్సి ఉన్నది. ప్రస్తుతం పంటలకు సాగునీరు ఇస్తున్న క్రమంలో కాలువకు గండి పడటంతో రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఇరిగేషన్ ఈఈ వేంకటేశ్వర్‌రావును 'ఆంధ్రజ్యోతి' సంప్రదించగా.. గండి పడిన విషయం తెలియగానే నీటి సరఫరాను తగ్గించామని చెప్పారు. డీ-6 నుంచి 107 ప్యాకేజీ కాలువకు నీటిని మళ్లించడం వల్ల నీటి ఫ్లోటింగ్ పెరిగి, కాలువకు గండి పడినట్లు తమకు సమాచారం ఉందన్నారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. గండి పడిన చోట మరమ్మతులు చేస్తామని చెప్పారు.

జల విద్యుత్ కేంద్రం పరిశీలన

దోమలపెంట, డిసెంబరు 31: శ్రీశైలం ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రాన్ని నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ శనివారం రాత్రి పరిశీలించారు. మూడు సంవత్సరాల క్రితం విద్యుత్ కేంద్రంలో షార్ట్ సర్క్యూట్‌తో సంభవించిన ప్రమాద ఘటన, జరిగిన నష్టం, నాల్గో యూనిట్ పురోగతిపై జెన్‌కో సీఈ సూర్యనారాయణను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఎమ్మెల్యే చెప్పారు.



ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రంలో ప్రొపెల్లర్ వాల్వ్‌లో యూనిట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ



ముగ్గురు మగ శిశువులు

ఒకే కాన్పులో ముగ్గురు జననం

నీలోఫర్‌లో జన్మనిచ్చిన కొల్లాపూర్ మహిళ

కొల్లాపూర్, డిసెంబరు 31: నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లి గ్రామానికి చెందిన విష్ణువర్ధన్, రాజేశ్వరి దంపతులకు ఆదివారం ముగ్గురు శిశువులు జన్మించారు. రాజేశ్వరిని కాన్పు కోసం గత నెల 28న హైదరాబాద్‌లోని నీలోఫర్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. రాజేశ్వరి ఆదివారం ముగ్గురు మగ శిశువులకు జన్మనిచ్చింది. ముగ్గురిలో ఇద్దరు 1.50 కిలోలకు పైగా బరువు ఉండగా మరొకరు 1.77 కిలోల బరువు ఉన్నారు. ఒకే కాన్పులో ముగ్గురు జన్మించడంతో కుటుంబీకులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ముగ్గురు పిల్లలు ఆరోగ్యంగా ఉన్నారని చెప్పారు.















మైసమ్మ దేవత దర్శనం కోసం పోటెత్తిన భక్తులు

పెద్దకొత్తపల్లి, డిసెంబరు 31 :నాగర్‌కర్నూల్‌జిల్లా పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని నాయినోనిపల్లి గ్రామ శివారులో భక్తుల కొంగుబంగారంగా వెలసిన మైసమ్మ దేవత దర్శనం కోసం ఈ ఆదివారం భక్తులు పోటెత్తారు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, గద్వాల, వనపర్తి జిల్లాల నలుమూలల నుంచే కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఈ ఆదివారం దాదాపు 25వేల మంది భక్తులు మైసమ్మ దేవతను దర్శనం చేసుకుని తమ తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తుల నుంచి ఈ ఆదివారం హుండీ ద్వారా ఒక లక్ష 41వెయ్యి 750రూపాయలు, టికెట్ల ద్వారా 70వేల 725రూపాయలు మొత్తం 2లక్షల 12వేల 475రూపాయల ఆదాయం వచ్చినట్లు ఈవో రంగారావు తెలిపారు.

కోడి పందేలపై పోలీసుల దాడులు

చిన్నచింతకుంట, డిసెంబరు 31 : మండలంలోని పల్లమర్రి గ్రామ సమీపంలో ఆదివారం కోడి పందేలు జరుగుతున్నాయన్న సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు. పందెం ఆడుతున్న ఆరుగురిపై కేసు నమోదు చేసి, వారికి సంబంధించిన ఆరు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శేఖర్ తెలిపారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలతో
HISTORICAL BLOCKBUSTER నేడే చూడండి



సుదర్శన్ 35 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
తారకరామ 70 - కాచిగూడ 11.15,2.15,6.00,9.00
పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 2.45,6.15
లక్ష్మీకళ - మూసాపేట్ 7.30,11.20,2.50,6.20,9.40

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.45,1.40,4.35,7.10,7.35,10.35	ఎస్‌2 నోము - మల్లాపూర్ 10.20,1.30,4.40,7.50,11.00
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.05,1.05,4.00,7.30,10.45	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.30,1.30,4.30,5.40,7.40,10.40
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,10.45,1.30,4.15,7.00,10.00	ఎం.పి మాల్ - కాచిగూడ 10.30,4.40,10.50
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.00,1.25,4.25,7.20,10.50	జిఎస్‌ఎమ్ - మదీనగూడ 10.30,1.40,4.40,7.40,10.00,10.50
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.35,7.40,10.30	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.40,1.40,4.00,4.40,7.40,10.40
ఏషియన్ రాధిక - కాప్రా 10.15,1.25,4.30,7.45,10.50	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.30,1.40,4.40,7.40,10.50
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.15,1.10,4.35,7.45,10.40	మంజీరామాల్ - కూకట్‌పల్లి 9.30,12.45,4.00,7.15,10.30
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.05,1.05,4.15,7.25,10.45	సి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 9.45,12.45,4.00,7.15,10.30
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.00,9.15	మంత్రామాల్- అత్తాపూర్ 10.10,1.15,4.30,7.45,11.00
షా షహెన్‌షా - చింతల్ 11.00,6.15,10.00	సుధా - శాలిబండ 9.45,12.45,4.10,7.25,10.40
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.10,1.35,4.10,7.50,10.30	డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 9.45,1.00,4.15,7.30,10.45
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.10,1.20,4.30,7.40,10.50	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.20,1.30,4.40,7.50,11.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.30,12.50,1.40,4.00,4.50,8.00,11.10	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 10.20,1.30,4.40,7.50,11.00
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.00,1.40,4.50,8.00,11.10	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 10.20,1.30,4.40,7.50,11.00
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.10,1.20,4.30,7.40,10.50	లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.10,1.20,4.30,7.40,10.50
గలేరియా - పంజాగుట్ట 10.05,1.15,4.20,5.20,7.10,10.20	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10,1.20,4.30,7.40,10.50
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.20,1.30,4.40,7.50,11.00	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.00,1.10,4.20,7.10
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.10,1.20,4.30,7.40,10.50	మూవీటైమ్ - అమీర్‌పేట 10.15,1.30,4.30,8.00,10.45
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.10,1.20,4.30,7.40,10.50	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.00,11.45,2.30,5.15,8.00,10.45
ప్రెస్టిన్ మాల్ - గచ్చిబౌలి 10.20,1.30,4.00,7.55,11.05	టివోలి - సికింద్రాబాద్ 10.15,1.40,7.40,10.40
ఆట్రియమ్ - గచ్చిబౌలి 10.00,1.10,4.20,7.30,10.40	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 10.15,1.45,4.25,7.55,10.50
	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.00,4.30,7.30,11.30

శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 7.45,11.152.30,6.15,9.30	శ్రీలక్ష్మి క.మం. ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30	మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
తార్నాక 70ఎంఎం - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15	వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00	విమల్ 70 - బాలానగర్ 11.15,2.15
అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00	శ్రీ రమణ 35 - అంబర్‌పేట 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15	BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00	లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
రంగ70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00	వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం 11.00,2.00,6.00,9.00	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15	శివరంజని - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.15,6.15,9.15	శ్రీసాయిరాం - పోచంపల్లి 11.00,2.00,6.00,9.00

వరంగల్: జెమిని 70 - వరంగల్, ఎస్‌2 ఎ/సి - వరంగల్, అమృత 70 - హన్మకొండ, శ్రీదేవి - హన్మకొండ
కరీంనగర్: శివ - కరీంనగర్, శ్రీనివాస - కరీంనగర్, ప్రతిమ 70 - కరీంనగర్, ఊర్వశి - గోదావరిఖని, శ్రీరామ - జగిత్యాల, నటరాజ్70 - సిరిసిల్ల
మహబూబ్‌నగర్: సాయిబాబా - షాద్‌నగర్, శ్రీరామ 70- వనపర్తి, మల్టీప్లెక్స్70 - గద్వాల్
ఆదిలాబాద్: నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్, గోల్డ్ 70 - మంచిర్యాల, శ్రీనివాస 70- మంచిర్యాల
GLOBAL CINEMAS LLP RELEASE

నూతన సంవత్సర శుభాకాంక్షలతో
SUPER HIT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00
పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ | స్వప్న 70 - కాటేదాన్ 2.15PM
ఇంద్రనాగేంద్ర 70ఎంఎం - కర్మన్‌ఘాట్ 11.15AM | తార్నాక - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.05,7.20	గలేరియా - పంజాగుట్ట 10.00,1.10,7.30,10.40	సుధా - శాలిబండ 4.45,10.50
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.05,4.05	ఐకాన్ - హైటెక్‌సిటీ 11.00,1.20,6.50	డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 1.05,10.35
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.15,11.15,10.45	పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.10,1.20,7.55,11.00	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.50,7.10,10.00
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.20,4.20,7.30	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 11.00,4.55,10.50	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 1.50,7.10,10.00
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.05,1.20,7.45,10.35	ప్రెస్టిన్‌మాల్ - గచ్చిబౌలి 4.45,7.10,11.00	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 1.30,7.50
ఏషియన్ రాధిక - కాప్రా 1.10PM	ఆట్రియమ్ - గచ్చిబౌలి 11.00,1.10,7.20	లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.50,7.10,10.00
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.30PM	ఎస్‌2 నోము - మల్లాపూర్ 12.25,7.10,10.00	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.30,7.50
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.10.10.30	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.00,1.15,7.40	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 9.45,12.45,10.50
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్	ఎం.పి మాల్ - కాచిగూడ 12.10,7.20	మూవీటైమ్ - అమీర్‌పేట 1.30,7.30
షా షహెన్‌షా - చింతల్ 2.45PM	జిఎస్‌ఎమ్ - మదీనగూడ 10.40,1.45,7.30,10.40	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.45,8.00,10.55
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30,7.45	నెక్లెస్ సత్య - కవాడిగూడ 12.40,7.40,10.50	టివోలి - సికింద్రాబాద్ 10.50,4.40
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.30,1.00,7.40	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.30,1.15,7.40	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.15,2.45,6.20,10.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.30,7.45,10.55	మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.00,10.40	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,4.45
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.30,7.45	సి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.20,10.05	మూవీమ్యాక్స్ - మౌలాలి 9.30,4.00,11.15
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,4.55,10.50	మంత్రామాల్- అత్తాపూర్ 10.15,7.55	

జెమిని 70 - వరంగల్, ఎస్‌2 - వరంగల్, శ్రీదేవి - హన్మకొండ, శ్రీనివాస - కరీంనగర్, ప్రతిమ - కరీంనగర్, గోల్డ్ - కరీంనగర్, తిరందాస్ - కరీంనగర్, వేణు - నిజామాబాద్
నటరాజ్ - నిజామాబాద్, గీతా - నిజామాబాద్, జె.ఆర్ మాల్ - ఆర్మూర్, శ్రీనివాస - మహబూబ్‌నగర్, శ్రీనివాస - వనపర్తి, మల్టీప్లెక్స్ - గద్వాల్, వెంకటరమణ 70 - జడ్చర్ల, సీతారామ - ఇల్లందు
నటరాజ్ 70 - సంగారెడ్డి, సినీమ్యాక్స్ - జహీరాబాద్, PVN 70ఎంఎం - నల్గొండ, అలంకార్ - సూర్యాపేట, తిరుమల ఎ/సి - సూర్యాపేట, విష్ణురాం ఎ/సి - కోదాడ, GHR 70ఎంఎం - కోదాడ, వెంకటేశ్వర ఎ/సి - కోదాడ
విట్రోస్ సినీప్లెక్స్ -మిర్యాలగూడ, సాయిదత్త 35 - మెదక్, శ్రీనివాస 70 ఎ/సి - సత్తుపల్లి, శాంతిమహల్ - అందూరు, తార్ సినిమాస్ - పాల్వంచ, మురళీ - రాయచూర్, మహేశ్వరి - ఆదిలాబాద్, విశ్వరూప - కొత్తగూడెం
GLOBAL CINEMAS LLP RELEASE

నూతన సంవత్సర శుభాకాంక్షలతో
ROMANTIC YOUTHFUL LOVE STORY నేడే చూడండి



పివిఆర్ - ఎర్రమంజిల్ 12.50PM	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.15PM
పివిఆర్ - కూకట్‌పల్లి 10.00PM	జిఎస్‌ఎమ్ - మదీనగూడ 5.05PM
లక్ష్మీకళ - మూసాపేట్ 2.15PM	నెక్లెస్ సత్య - కవాడిగూడ 3.55PM
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.15AM	మూవీమ్యాక్స్ - మౌలాలి 12.30PM
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.00PM	జె.పి. సినిమాస్ - చందానగర్ 9.50AM

ఎస్‌2 70 ఎ/సి - వరంగల్, తిరందాస్ 70ఎంఎం - కరీంనగర్, సినిమాస్ ఎ/సి - ఆర్మూర్, వేణుమాల్ - నిజామాబాద్
గీతా ఎ/సి - నిజామాబాద్, రంగ 70ఎంఎం ఎ/సి - వనపర్తి, భువనేశ్వరి 70ఎంఎం - విజా, భవాని 70ఎంఎం - కొత్తకోట
రామకృష్ణ ఎ/సి - నాగర్‌కర్నూల్, వెంకటేశ్వర 70ఎంఎం - కోదాడ, విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ, పరమేశ్వరి ఎ/సి - కొత్తగూడెం
NTR CINEMAS 9030161717

నూతన సంవత్సర శుభాకాంక్షలతో
జనవరి 5న బ్రహ్మాండమైన విడుదల




KY FILMS THRO PRK FILMS 9154578901

నూతన సంవత్సర శుభాకాంక్షలతో
జనవరి 5న బ్రహ్మాండమైన విడుదల



LIGHT HOUSE CINE MAGIC 9989776611

నూతన సంవత్సర శుభాకాంక్షలతో
నేడే చూడండి
RE-RELEASING IN THEATRES
లక్ష్మీ ప్రొడక్షన్స్



మనలో ఒకడు
ఎ.పూర్ణచంద్రరావు దేవిశ్రీ ప్రసాద్ శ్రీను వైట్ల
Re-Release By SRI MATHA CREATIONS - 7013423349
SPECIAL MORNING SHOWS
సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 7.45AM
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
సంధ్య 35 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 7.30am
సుదర్శన్ 35 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 8.00am
దేవి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 8.00,11.00,2.30

విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 7.00am	భ్రమరాంబ - కూకట్‌పల్లి 7.30am
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 7.15am	విజేత 70 ఎ/సి - బోరబండ 7.45am
లక్ష్మీకళ - మూసాపేట్ 7.05am	భుజంగ 70 - జీడిమెట్ల 7.30am
BRహైటెక్ 70 - మాదాపూర్	సుష్మ 70 - వనస్థలిపురం 7.30am


SRIMATHA CREATIONS RELEASE 7013423349

నూతన సంవత్సర శుభాకాంక్షలతో
జనవరి 5న బ్రహ్మాండమైన విడుదల



CONTACT : 9030161717

నూతన సంవత్సర శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



నూతన సంవత్సర శుభాకాంక్షలతో
జనవరి 5న బ్రహ్మాండమైన విడుదల



SKML MOTION PICTURES (GANESH) BHARI 9296509333

నూతన సంవత్సర శుభాకాంక్షలతో
SUPER HIT నేడే చూడండి



సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.35PM	జిఎస్‌ఎమ్ - మదీనగూడ 4.40PM
పివిఆర్ - ఎర్రమంజిల్ 12.50PM	నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.05PM
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.15AM	జె.పి. సినిమాస్ - చందానగర్ 10.15AM
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 11.00AM	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్

ఎస్‌2 70 ఎ/సి - వరంగల్, తిరందాస్ 70ఎంఎం - కరీంనగర్, వేణుమాల్ - నిజామాబాద్, గీతా ఎ/సి - నిజామాబాద్
సినిమాస్ 70 - ఆర్మూర్, రంగ 70ఎంఎం ఎ/సి - వనపర్తి, పరమేశ్వరి 70 - కొత్తగూడెం, భువనేశ్వరి 70ఎంఎం - విజా
భవాని 70ఎంఎం - కొత్తకోట, రామకృష్ణ ఎ/సి - నాగర్‌కర్నూల్, వెంకటేశ్వర 70ఎంఎం - కోదాడ, విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
NTR CINEMAS 9030161717

వేద మంత్రోచ్ఛరణల మధ్య గోవృషభ రాజుల వివాహం


గోవృషభ రాజులకు కల్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు

కందనూలు, డిసెంబరు 31 : మునిసి పాలిటీ పరిధిలోని ఎండబెట్ల గ్రామంలో ఆదివారం వేద పండితులు పవన్ కుమార్, కార్తీక్‌ల వేద మంత్రోచ్చారణల మధ్య గోవృషభ రాజుల కల్యాణాన్ని అనంత శ్రీగోశాల ట్రస్టు చైర్మన్ సౌజన్య జగన్మోహన్ కులకర్ణి దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణ మండపంలో నిర్వహించిన వివాహానికి పరిసర గ్రామాల భక్తులు హాజరయ్యారు. వివాహ అనంతరం అధ్యక్షుడు మాట్లాడుతూ లోక కల్యాణార్థమే సకల దేవతామయం శ్రీలక్ష్మీ స్వరూపం గోమాత శారదకు సాక్షాత్తు శ్రీమన్నారాయణ స్వరూపం వృషభరాజు శ్రీవీరంచితో కల్యాణం జరిపించినట్లు వివరించారు. పూజా కార్యక్రమాల అనంతరం అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కుటుంబ సభ్యులతోపాటు భక్తులు పాల్గొన్నారు.

ధర్మానికి ప్రతిరూపం శ్రీరాముడు

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- పాలమూరులో అత్యంత వైభవంగా అయోధ్య పూజిత అక్షింతల శోభాయాత్ర


అక్షింతల ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే, ముఖ్య నాయకులు

మహబూబ్‌నగర్ (క్లాక్‌టవర్)/ పాలమూరు, డిసెంబరు 31 : ధర్మానికి ప్రతిరూపం శ్రీరాముడు అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తూర్పుకమాన్ దగ్గర శ్రీరామ జన్మభూమి అక్షింతల శోభాయాత్రను ప్రారంభించి ప్రసంగించారు. శ్రీరాముడు చూపిన మార్గంలో అందరం నడవాలన్నారు. ఎన్నికష్టాలు, బాధలు ఎదురైనా ఏనాడూ ఆయన ధర్మాన్ని విస్మరించలేదన్నారు. అయోధ్య పూజిత అక్షింతల శోభాయాత్ర పాలమూరు పట్టణంలో అత్యంత వైభవంగా జరిగింది. పట్టణంలోని తూర్పు కమాన్ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించాక శోభాయాత్రను పాలమూరు శాసనసభ్యుడు ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమార్, బీజేపీ నాయకుడు ఏపీ మిథున్ రెడ్డి తదితరులు ప్రాంభించారు. ఈ యాత్ర శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ జిల్లా కమిటీ ఆధ్వరంలో తూర్పు కమాన్ నుంచి మొదలుకొని ఆకుల చౌరస్తా, గడియారం చౌరస్తా మీదుగా అశోక టాకీస్, అంబేడ్కర్ చౌరస్తా, ఎల్లమ్మ దేవాలయం వరకు శోభాయాత్ర సాగింది. అనంతరం కలశాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి వాటిని బస్తీల వారీగా వితరణ చేశారు. ఈ యాత్ర అత్యంత శోభాయమానంగా, వేలాది మంది భక్త జనంతో సాగింది. సీతారాములు, భరతశతృఘ్నల వేశధారణల విద్యార్థులతో, చిన్న చిన్న అడుగులు వేస్తూ చేస్తున్న యువత భజనలతో, శ్రీరామ జయరామ, జయ జయ రామా అంటూ శ్రీరాముని విగ్రహాలతో ఊరేగింపు కొనసాగింది. కార్యక్రమంలో డి.కె.అరుణ, ఎన్.పీ.వెం కటేష్, మద్ది యాదిరెడ్డి, జి.చంద్రయ్య, రెబ్బ విఘ్నేష్, బుచ్చిరెడ్డి, ఎ.నరేంద్ర, బురుజు రాజేందర్‌రెడ్డి, వి.లక్ష్మీ నారాయణ, డి.శ్రీధర్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.


శోభాయాత్రలో పాల్గొన్న బీజేపీ నాయకుడు మిథున్‌రెడ్డి


ఊరేంగింపులో పాల్గొన్న భక్తులు

కుటుంబం బాగోగుల కోసం పరితపించేది అమ్మ

- ఓయూ ప్రొఫెసర్ డాక్టర్ కాశీం
- డాక్టర్ వినోదినికి ఎదిరేపల్లి మశమ్మ స్మారక పురస్కారం ప్రదానం


సమావేశంలో మాట్లాడుతున్న ఓయూ ప్రొఫెసర్ కాశీం

నాగర్‌కర్నూల్ టౌన్, డిసెంబరు 31: ఎన్ని కష్టాలు ఎదురైనా తన కుటుంబం బాగోగుల కోసం జీవితాంతం పరితపించే అమ్మ త్యాగానికి ప్రతిరూపమని ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగ అదిపతి ప్రొఫెసర్ డాక్టర్ కాశీం అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో సమావేశ మందిరంలో ఎదిరేపల్లి మశమ్మ స్మారక పురస్కారాన్ని కడప యోగివేమన యూనివర్సిటీ కవయిత్రి, సామాజిక ఉద్యమకారిణి డాక్టర్ వినోదినికి అందజేశారు. అవార్డు గ్రహీతకు పురస్కారంతో పాటు రూ.20 వేలు నగదును ముఖ్య అతిథిగా హాజరైన ఓయూ ప్రొఫెసర్ కాశీం చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కాశీం మాట్లాడుతూ వీరుడైనా, ఉద్యమకారుడైనా, శ్రామికుడైనా, ప్రాణికైనా, జీవరాశికైనా అమ్మ అమ్మనే అన్నారు. సృష్టిలో అమ్మకు ప్రత్యామ్నాయం లేదన్నారు. సమాజంలో మార్పు కోసం కృషి చేస్తున్న డాక్టర్ వినోదినికి అవార్డుతో సముచిత స్థానం కల్పించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎదిరేపల్లి మశమ్మ స్మారక పురస్కార కమిటీ చైర్మన్ ఎదిరేపల్లి కాశన్న, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు జెట్టి ధర్మరాజు, విద్యావేత్త భాస్కర్‌రావు, వహీద్‌ఖాన్, ముచ్చర్ల దినకర్, కందికొండ మోహన్, వనపట్ల సుబ్బయ్య, ప్రతాప్‌కౌటిల్య, బాల్‌రాం, గుడిపల్లి నిరంజన్, వెంకటపవార్, ఖాజా, నీరటి బాలీశ్వర్, బ్రహ్మచారి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

చిత్తనూరు ఇథనాల్ ఫ్యాక్టరీని తక్షణం రద్దు చేయాలి


సంస్మరణ సభలో మాట్లాడుతున్న లక్ష్మయ్య

పాలమూరు, డిసెంబరు 31 : చిత్తనూర్ ఇథనాల్ ఫ్యాక్టరీని తక్షణమే రద్దు చేయాలని మహమ్మద్‌ఖాసీం(87) సంస్మరణ సభలో వక్తలు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని టీఎఫ్‌టీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఖాసీం సంస్మరణ సభలో పలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు. చిత్తనూర్ దగ్గర గత అక్టోబరు 22న పోలీసులు చేసిన లాఠీచార్జిలో గాయపడిన మహమ్మద్ ఖాసీం డిసెంబరు 27 మరణించారు. ఫ్యాక్టరీ నుంచి వెలువడే కాలుష్యకారక రసాయనాలను తీసుకెళ్తున్న వాహనాన్ని అడ్డుకునే క్రమంలో నారాయణపేట డీఎస్పీ, సీఐ, మరికల్ ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు లాఠీచార్జి చేశారని, అందులో అనేకమంది రైతులు, ప్రజలు గాయపడి నేటికి చికిత్సపొందుతున్న విషయాన్ని గుర్తు చేశారు. ఖాసీం మరణం కేవలం పోలీసులు చేసిన హత్యగానే వారు అభివర్ణించారు. చనిపోయిన ఖాసీం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.యం ఖలీల్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.విజయ్‌కుమార్, యాదగిరి, కేఎంపీఎస్ కన్వీనర్ బండారు లక్ష్మయ్య, గోవిందు, కేఎన్‌పీఎస్ నాయకుడు నర్సప్ప, ఎమ్మార్ జేఏసీ కన్వీనర్ హనీఫ్‌అహ్మద్, అల్‌మేవా అధ్యక్షుడు షేఖ్ ఫారుక్‌హుస్సేన్, ఏఐఎస్ఎఫ్ నాయకులు నాగరాజు, టీపీఎఫ్ బుచ్చారెడ్డి, రాములమ్మ, చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కో-కన్వీనర్ శ్రీదేవి, కవులు వల్లభాపురం జనార్దన్, ఖాజామైనుద్దీన్, దేవదానం, జంబులన్న, వన్నాడ ఆంజనేయులు, గట్టన్న, రైతులు అల్లిసాయిబా, రామచందర్, రాజునాయక్ పాల్గొన్నారు.

ఆటో బోల్తా: ఎనిమిదిమంది కూలీలకు గాయాలు

- ఇద్దరి పరిస్థితి విషమం


ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళ

అచ్చంపేటఅర్బన్, డిసెంబరు 31: ఆటో బోల్తా పడి కూలీలకు గాయాలైన సంఘటన ఆదివారం మండల పరిధిలోని రంగాపూర్ సమీపంలో చోటు చేసుకొంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... రంగాపూర్ గ్రామానికి చెందిన ఆటోలో 8 మంది వ్యవసాయ కూలీలను తీసుకొని వేరుశనగ పంటలో కలుపు తీసేందుకు వెళుతుండగా ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడి రోడ్డు పక్కనే ఉన్న గుంతలో పడి కూలీలకు గాయాలైనట్లు గ్రామస్థులు తెలిపారు ఆ మార్గం గుండా వెళుతున్న వ్యక్తులు గమనించి 108 అంబులెన్స్ ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. వెంటనే క్షతగాత్రులను అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు క్షతగాత్రులకు చికిత్స అందించారు. అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ ఆసుపత్రులకు తరలించినట్లు వైద్యులు తెలిపారు.

నారాయణపేట జిల్లా కోస్గి పట్టణ శివారులో..

కోస్గి రూరల్, డిసెంబరు 31 : గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరికి గాయాలైన సంఘటన నారాయణపేట జిల్లా కోస్గి పట్టణ శివారులో చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాసులు కథనం మేరకు శనివారం రాత్రి మండల మహిళా సమాఖ్య సమీపంలో నాచారం నుంచి కోస్గికి ద్విచక్రవాహనంపై వస్తున్న బీసీ కాలనీకి చెందిన పెద్దపిరంగి చెన్నయ్య, ఆశప్పను గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఇరువురికి కాలు విరిగాయి. అటుగా వెళ్తున్న వారు గమనించి 108లో కోస్గి ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి మహబూబ్‌నగర్ ఆసుపత్రికి తరలించారు. వారి బంధువు యాదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చెంచులకు అవగాహన కల్పించాలి


తమ సమస్యను తెలుపుతున్న కొల్లంపెంట చెంచులు

మన్ననూర్, డిసెంబరు 31: నల్లమల అభయారణ్య ప్రాంతంలో నివసించే చెంచులకు ఆరు గ్యారెంటీ పథకాల దరఖాస్తు చేసుకునే విధానంపై అవగాహన కల్పించాలని పలువురు చెంచులు కోరుతున్నారు. అమ్రాబాద్, లింగాల మండలాల పరిధిలో 20 చెంచు పెంటలు ఉన్నాయి. చాలా మంది చెంచులకు ఆధార్, రేషన్ కార్డులు లేక ఇబ్బంది పడుతున్నారు. గత శుక్రవారం కలెక్టర్ ఉదయ్ కుమార్ మన్ననూరు ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రతి చెంచు గిరిజనుడికి ఆధార్ కార్డు ఉండాల్సిందేనని అధికారులను ఆదేశించారు. నల్లమలలోని కొల్లంపెంట గ్రామానికి చెందిన దాసరి ఎల్లయ్య, లింగస్వామి, పాపయ్యలు తమకు ఆరు గ్యారెంటీ దరఖాస్తులు ఎలా చేయాలో అవగాహన లేదని, సదరు అధికారులు సహకరించాలని, తమ గ్రామంలోని చెంచులకు ప్రత్యేకంగా ఆరు గ్యారెంటీ దరఖాస్తులను నేరుగా తీసుకోవాలని వాట్సాప్, సామాజిక మాధ్యమాల గ్రూపులో షేర్ చేసి సమస్యను తెలుపుతున్నారు. నల్లమలలోని 20 పెంటల్లో ఆరుగ్యారెంటీ దరఖాస్తులపై అవగాహన కల్పించి అధికారులు నేరుగా దరఖాస్తులు స్వీకరించాలని నల్లమల చెంచులు కోరుతున్నారు.

శ్రీజోగుళాంబదేవి ఆలయంలో నటుడు బాలకృష్ణ సతీమణి పూజలు


అలంపూర్‌లో సినీనటుడు సతీమణికి స్వాగతం పలుకుతున్న ఆలయ అర్చకులు

అలంపూర్, డిసెంబరు 31: ఐదవ శక్తి పీఠం అలంపూర్ జోగుళాంబదేవి, బాలబ్రహ్మేశ్వర స్వామి వార్ల ఆలయాలను ఆదివారం సినీనటుడు బాలకృష్ణ సతీమణి వసుంధర దర్శించుకున్నారు. అలంపూర్‌కు చేరుకున్న ఆమెకు ఈవో పురందర్‌కుమార్, అర్చకులు సాదర స్వాగతం పలికారు. వినాయకుడి పూజ అనంతరం బాలబ్రహ్మేశ్వర స్వామికి రుద్రాభిషేకం, అమ్మవారి ఆలయంలో కుంకుమార్చనలు నిర్వహించి చండీహోమంలో పాల్గొన్నారు. అనంతరం వారికి ఆలయ చరిత్రను వివరించారు. స్వామి, అమ్మవార్ల శేషవస్త్రంతో సత్కరించారు.

జాతీయ సమావేశాలకు హాజరైన టీఎన్‌జీవోస్ నాయకులు



కోల్‌కతాలో జరిగిన జాతీయ సమావేశాల్లో పాల్గొన్న టీఎన్‌జీవోస్ జిల్లా నాయకులు

నాగర్‌కర్నూల్ టౌన్, డిసెంబరు 31: ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంటు ఎంప్లాయీస్ ఫెడరేషన్(ఏఐఎస్‌జీఈఎఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 28,29,30 తేదీల్లో కలకత్తాలో జరిగిన జాతీయ సమావేశాల్లో జిల్లా టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు బవాండ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమావేశాలకు దేశంలోని 29 రాష్ట్రాల ప్రతినిధులు, తెలంగాణ నుంచి 33 జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారని తెలిపారు. సమావేశాల్లో సీపీఎస్ విధానం రద్దు, పీఎఫ్ ఆర్‌డీఏ చట్టం రద్దు, కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ తదితర టీఎన్‌జీవో ఉద్యోగులకు సంబంధించిన అంశాలను చర్చించారని పేర్కొన్నారు. టీఎన్‌జీవోస్ జిల్లా కోశాధికారి షర్ఫుద్దీన్, కార్యదర్శి సరేష్‌కుమార్, నాయకులు జీకే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు నల్లమల విద్యార్థుల ఎంపిక


హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

అచ్చంపేట, డిసెంబరు 31: 67వ ఎస్‌జీఎఫ్ హ్యాండ్ బాల్ ఉమ్మడి జిల్లా టోర్నమెంట్ కం సెలక్షన్‌లు శనివారం మహబూబ్‌నగర్ స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు తెలిపారు. రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు నల్లమల ప్రాంతంలోని జిల్లా ఉన్నత బాయ్స్ పాఠశాల నుంచి శ్రీజ, సోని 10వతరగతి చదువుతున్న విద్యార్థులు ఎంపికయ్యారు. మంచి నైపుణ్యం గల క్రీడాకారులను తయారు చేసిన వ్యాయామ ఉపాధ్యాయురాలు జ్ఞానేశ్వరి ఎంతో కృషి చేశారన్నారు. ఉపాధ్యాయురాలిని జిల్లా అధికారిని అభినందించారు. రాష్ట్ర స్థాయిలో కూడా మంచి ప్రతిభ నైపుణ్యాలను ప్రదర్శించి జిల్లాకు మంచి పేరు తెచ్చే విధంగా రాణించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేకంగా క్రీడాకారులను అభినందించారు.

ఆర్టీసీ బస్సులో గంజాయి పట్టివేత


గంజాయిని పరిశీలిస్తున్న పోలీసులు

గోపాల్‌పేట, డిసెంబరు 31: హైదరాబాద్ నుంచి వనపర్తికి వస్తున్న ఆర్టీసీ బస్సులో గంజాయిని పట్టుకున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన సోను, భాను, అరుణ్ కుమార్‌లు హైదరాబాద్ దూల్ పేట్ ఏరియా నుంచి 190 గ్రాముల గంజాయి (14 ప్యాకెట్ల)ను వనపర్తికి తీసుకొస్తున్నారు. ఇతరుల సమాచారం మేరకు గోపాల్‌పేట పోలీసులు తాడిపర్తిలో బస్సును ఆపి సోదాలు చేయగా వీరి వద్ద గంజాయి లభించిందని తెలిపారు. ఎంపీడీవో హుస్సేనప్ప ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించి నిందితులపై కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కుక్కల దాడిలో రెండు లేగ దూడలు మృతి


మృతి చెందిన లేగదూడ

ఉప్పునుంతల, డిసెంబరు 31: కుక్కల దాడిలో రెండు లేగ దూడలు మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకొంది. బాధితుడు తోళ్ల లింగమయ్య తెలిపిన వివరాల ప్రకారం... 2 లక్షల 50 వేలు వెచ్చించి రెండు జర్సీ ఆవుల కొనుగోలు చేశారు. తన వ్యవసాయ పొలంలో శనివారం రాత్రి పాలు పితికి తన షెడ్‌లో కట్టేసి వచ్చారు. ఆదివారం తెల్లవారుజామున షెడ్‌కు వెళ్లగా కుక్కుల దాడిలో రెండు లేగ దూడలు మృతి చెంది ఉన్నాయని బాధితుడు కన్నీరుమున్నీరుగా విలపించాడు. దూడలు మృతి చెందడంతో ఆవులు పాలు ఇవ్వవని తెలిపారు. కుక్కలను నియంత్రించడానికి గ్రామపంచాయతీ సిబ్బంది అధికారులు చొరవ తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

చిరుత దాడిలో మేక మృతి

లింగాల, డిసెంబరు 31: మండల పరిధిలోని అవుసలికుంట గ్రామ సమీపంలో చిరుతపులి దాడిలో మేక మృతి చెందిన సంఘటన ఆదివారం వెలుగు చేసింది. గ్రామానికి చెందిన పుట్ట నాగులు అనే వ్యక్తి శనివారం మేకలను గ్రామ సమీపంలోని బండగుట్ట ప్రాంతంలో మేపుతుండగా ఈసంఘటన చోటు చేసుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు. చిరుత పొదలమాటు నుంచి అకస్మాత్తుగా మేకల గుంపుపై దాడి చేసి ఒక మేకను చంపింది. దీని విలువ రూ.10వేలు ఉంటుందని బాధిత వ్యక్తి తెలిపాడు. అదేవిధంగా చిరుత కొత్తచెర్వుతండా సమీపంలో మరో గొర్రెను చంపినట్లు తెలిసింది.

మండల కేంద్రంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి


తెలకపల్లి, డిసెంబరు 31: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆదివారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఇది గమనించిన గ్రామస్థులు గ్రామపంచాయతీ సిబ్బందికి తెలియజేయడంతో వారు మృతదేహాన్ని నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన వ్యక్తి చెక్స్ ఉన్న షర్టు ధరించి ఉన్నాడు.

నూతన సంవత్సర శుభాకాంక్షలతో
విజయవంతమైన 5వ వారం


ఏ.ఎం.బి. - గచ్చిబౌలి 12.45PM | మంజీరామాల్ - కూకట్‌పల్లి 4.05PM
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.15PM | జె.పి.సినిమాస్ - చందానగర్ 1.20PM
HINDI VERSION

నూతన సంవత్సర శుభాకాంక్షలతో
విజయవంతమైన 4వ వారం


దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00 | మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘట్ 6.30PM | లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.30,9.30

BLOCKBUSTER FAMILY ENTERTAINMENT


RAMAKRISHNA GLITTERATI
AMB CINEMAS GACHHIBOWLI | PRASADS MULTIPLEX NTR GARDENS
PVR INOX: CYBERABAD INORBIT MALL - MADHAPUR | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | NEXT GALLERIA MALL - PANJAGUTTA | IRRAM MANZIL | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | RK MALL - BANJARA HILLS | ATRIUM MALL - GACHIBOWLI | PRESTON PRIME - GACHIBOWLI | S2 CINEMAS - MALLAPUR | GVK ONE - BANJARA HILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | SATTVA NECKLACE MALL - KAVADIGUDA | ASHOKA - KUKATPALLI
Cinepolis: LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL
SHALINI SIVANI - DSKN | BALANAGAR | CHNADRA NAGAR | MIYAPUR | AAA CINEMAS AMEERPET
ASIAN: CINE PLANET - KOMPALLY | CINE SQUARE - UPPAL | CINEPRIDE SHASHIKALA - MOOSAPET | M CUBE MALL - ATTAPUR | RADHIKA - KAPRA | MUKTA A2 CINEMAS MJR CINEMAS - NARAPALLI
GACHHIBOWLI | AMEERPET | TIVOLI SECUNDERABAD | J PRASAD MADINAGUDA
MOVIE MAX AMR MALL - MOULALI | INDRA VENKATARAMANA COMPLEX - KACHIGUDA

మన్ కీ బాత్‌ను వీక్షిస్తున్న డీకే అరుణ



టీడీగుట్ట యువమోర్చా నాయకుడు శివకుమార్ ఇంట్లో ప్రధానమంత్రి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న డీకే అరుణ, మిథున్ రెడ్డి

మహబూబ్‌నగర్ (క్లాక్‌టవర్), డిసెంబరు 31 : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న మన్ కీ బాత్ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మచారి, పాలమూరు నియోజకవర్గ అభ్యర్థి ఏపీ మిథున్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమార్, జిల్లా కోశాధికారి శేరి పాండురంగారెడ్డిలు హాజరై వీక్షించారు. ఆదివారం పాలమూరు పట్టణంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయోధ్య పూజిత అక్షింతల శోభాయాత్రలో పాల్గొని వారు అనంతరం టీడీగుట్ట యువమోర్చా నాయకుడు శివకుమార్ తన స్వగృహంలో ఏర్పాటు చేసి దూరదర్శన్ కార్యక్రమంలో నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని డీకే అరుణ, మిథున్‌రెడ్డి, పాండురంగారెడ్డి, కృష్ణవర్ధన్‌రెడ్డి వీక్షించగా, జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మచారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమార్, తదితరులు బీజేపీ జిల్లా కార్యాలయంలో వీక్షించారు.

మౌలాలిగుట్టపై ఎగసిపడ్డ మంటలు

- అగ్నిమాపక వాహనం వెళ్లలేని పరిస్థితి



మౌలాలి గుట్ట చుట్టూ మంటలు వ్యాపించిన దృశ్యం

మహబూబ్‌నగర్, డిసెంబరు 31 : పాలమూరు పట్టణ సమీపంలోని మౌలాలి గుట్ట తగలబడింది..ఆదివారం సాయంత్రం నుంచి నెమ్మదిగా మొదలైన మంటలు ఆ తరువాత రాత్రి 7 గంటల తరువాత పెద్దఎత్తున మంటలు వ్యాపించాయి. గుట్ట చుట్టూ ఉన్న ఎండిన చెట్లు తగలడటంతో పెద్దఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. గుట్టపై చెట్లు, పొదలు తగలబడ్డాయి. అగ్నిమాపక వాహనం మంటలు ఆర్పేందుకు ప్రయత్నించినా ఘటనస్థలికి చేరే పరిస్థితి లేక పోవడంతో వెనుదిరిగింది.

పీయూలో అంటుకున్న ఎండుగడ్డి



పీయూలో విస్తరిస్తున్న మంటలు

పాలమూరు యూనివర్సిటీ, డిసెంబరు 31 : పాలమూరు యూనివర్సిటీ అటవీ ప్రాంతంలో ఉండటం, దట్టంగా ఎండుగడ్డి ఉండటంతో అనుకోకుండా మంటలు వ్యాపించాయి. ఆదివారం నూతన సంవత్సర వేడుకలలో భాగంగా విద్యార్థులు పీయూ సింథటిక్ ట్రాక్‌మైదాన ఆవరణలో ఏర్పాట్లు చేస్తున్న సందర్భంలో మంటలు మంటలు వ్యాపించినట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న పీయూ అధికారులు అగ్నిమాపక సిబ్బందికి సమచారం ఇవ్వడంతో వెంటనే స్పదించిన అగ్నిమాపక సిబ్బంది చీకట్లో ఇబ్బందులు ఎదుర్కొంటూ పీయూ సింథటిక్ ట్రాక్ నుంచి అమ్మవారి ఆలయం వరకు కంపౌండ్‌వాల్ వెంబడి వేగంగా వ్యాపిస్తున్న మంటలను ఆర్పేశారు. విద్యార్థులు రాత్రివేళల్లో బయటకు వెళ్లకూడదని, జాగ్రత్తగా ఉండాలని పీయూ వీసీ లక్ష్మీకాంత్ రాథోడ్ సూచించారు. ఇక్కడ రూ.25 వేల నష్టం వాటిల్లినట్లు అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు.

పరిహారం అందేనా ?

- రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోతున్న వారిని ఆదుకోవాలని బాధితుల ఆవేదన

హన్వాడ, డిసెంబరు 31 : మహబూబ్‌నగర్ నుంచి చించోలి వరకు జరుగుతున్న 167వ జాతీయ రహదారి రోడ్డు విస్తరణ పనుల్లో భూములు, ఇళ్లుకోల్పోయే బాధితులకు నష్టపరిహారం అందే పరిస్థితి కనిపించడం లేదు. ఇప్పటికే రహదారి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రధానంగా పాలమూర్ నియోజకవర్గంలోని చిన్నదర్పల్లి, హన్వాడ, నాయినోనిపల్లి గ్రామాలలో ఇళ్లు ఎక్కువగా కోల్పోనున్నాయి. రెండు వైపులా 100 ఫీట్లలో రోడ్డుకు హద్దులు వేశారు. రోడ్డు మధ్య నుంచి అటు 50 ఇటు 50 ఫీట్లుగా రహదారికి పక్కన ఉన్న ఇళ్లకు గుర్తులు వేశారు. ఈ మూడు గ్రామాలలో 30 ఫీట్లు వదిలి గతంలో ఇళ్లు నిర్మించుకున్నారు. ఇళ్లు తొలగించాలని, పరిహారం ఇప్పిస్తామని ఇప్పటి వరకు ఎలాంటి నోటీసులు ఇళ్లు కోల్పోయే వారికి ఇవ్వలేదు. వాటికి జాతీయ రహదారి అధికారులు 50 ఫీట్ల మార్కింగ్ మాత్రం ఇచ్చారు. కానీ, నష్టపరిహారం ఇచ్చే పరిస్థితి లేకపోవడంతో ఇళ్లు కోల్పోయే బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షల రూపాయలతో ఇళ్లు నిర్మించుకున్నాం, వాటిని కూల్చితే మా పరిస్థితి ఏమిటని బాధితులు ఆందోళన చెందుతున్నారు. హన్వాడ, నాయినోనిపల్లి, చిన్నదర్పల్లి గ్రామాలలో దాదాపు 200 ఇళ్లు కోల్పోనున్నారు.

● అసలు విషయం ఏమిటంటే గతంలో సింగిల్ రోడ్డుగా ఉన్న తాండూర్ మహబూబ్‌నగర్ రోడ్డును 2001 సంవత్సరంలో డబుల్ రోడ్డు పనులు చేపట్టారు. అప్పటి ఆర్‌అండ్‌బీ అధికారులు ఉన్న రోడ్డును డబుల్‌గా వేశారు. ఉన్నస్థలంలో పనులు చేశారు. 2000 సంవత్సంలో ఈ రోడ్డుకు 60 ఫీట్ల హద్దులు ఉండేవి. ప్రస్తుతం అప్పటి హద్దులను తొలగించి 100 ఫీట్ల హద్దులు గుర్తుంచారు. ఒక్కో వైపు 20 ఫీట్ల స్థలాన్ని నేషనల్ హైవే అధికారులు రెండు వైపులా 40 ఫీట్ల స్థలాన్ని ఎక్కువ తీసుకొని హద్దులు వేశారు. 2000 సంవత్సరంలో హన్వాడలో కొందరి ఇళ్లు కూల్చేందుకు ఆర్‌అండ్ అధికారులు నోటీసులు ఇస్తే పరిహారం ఇచ్చాకే కూల్చాని అడ్డుకొని కోర్టులకు వెళ్లారు. దీంతో వాటిని అలాగే అధికారులు వదిలేశారు. ఆనాడు ఎవ్వరికి ఎలాంటి నష్టపరిహారం ఇవ్వలేదు.

● అప్పటి బీఆర్ఎస్ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నేషనల్ హైవే అధికారులతో మట్లాడి నష్టపరిహారం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ప్రధానంగా ఇళ్లుకోల్పోయో బాధితులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తానని చెప్పారు. ఇప్పుడు పరిస్థితి మారింది.

● ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. రోడ్డు విస్తరణ పనులు జోరుగానే జరుగుతున్నాయి. ప్రస్తుత ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి బాధితులకు నష్టపరిహారం ఇప్పించి ఆదుకుంటానని చెప్పుతున్నాడు.



హన్వాడ వద్ద జరుగుతున్న రోడ్డు పనులు

● తాతల కాలం నుంచి రోడ్డు పక్కన ఇళ్లు కట్టుకొని జీవిస్తున్న వారికి విస్తరణతో ఉన్న ఇల్లు పూర్తిగా పోతుంది. అలాంటి వారికి నష్టపరిహారం ఇవ్వాలని గతంలో హన్వాడకు చెందిన కొందరు కోర్టుకు వెళ్లారు. అప్పుడు ఆర్‌అండ్‌బీ అధికారులు వెనక్కి మళ్లిపోయారు. మారి ఇప్పుడు వారు మళ్లీ కోర్టుకు వెళితే పరిస్థితి ఏమిటని ప్రశ్నలు మొదలాయ్యాయి. రెవెన్యూ అధికారులు కుడా పూర్తి స్థాయిలో పరిశీలించాలని, అప్పుడే ఇళుల కోల్పోయో వారికి నోటీసులు ఇవ్వాలని నేషనల్ హైవే కాంట్రాక్టర్‌కు వివరించారు.

విజయవంతంగా ముగిసిన ఖాదియాన్ వార్షిక సమావేశం

- అహ్మదీయ సంఘం జిల్లా అధ్యక్షుడు అజీమ్

చిన్నచింతకుంట, డిసెంబరు 31- పంజాబ్‌లోని ఖాధియాన్‌లో గత మూడు రోజుల నుంచి జరిగిన అహ్మదీయ్య సంఘం ఖాదియాన్ 128 వ వార్షిక సమావేశాలు విజయవంతంగా ముగిసాయని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అజీమ్ ఆదివారం రాత్రి తెలిపారు. ఈ మూడు రోజుల కార్యక్రమంలో ప్రధానంగా అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ ఐదవ ఖలీఫా, హజ్రత్‌మీర్జా మస్రూర్ అహ్మద్ చేసిన ప్రసంగం ఎంతగానో ఆకట్టుకుందని తెలిపారు. ఖలీఫా నేరుగా కమ్యూనిటీ ఉపగ్రహ టీవీ చానెల్ ద్వారా సందేశం ఇవ్వటం జరిగిందని, ఇది మేధోమధనమైన పురోగతి మాత్రమే కాకుండా, విశ్వాసం పెంపకంలోని అంశాలను కూడా నొక్కి చెప్పిందని తెలిపారు. ప్రేమ బంధాలను పెంపొందిచటం, సోదరభావం, ఆధ్యాత్మిక వృద్ధిని, జ్ఞానోదయాన్ని కలిగించిందని తెలిపారు.



ఖాదియాన్‌లో పాల్గొన్న అహ్మదీయ సంఘం ప్రతినిధులు

పేదలకు సాయం చేయడం అభినందనీయం

- దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ సతీమణి కవిత



చీరలు, దుస్తులను అందజేస్తున్న కవిత

చిన్నచింతకుంట, డిసెంబరు 31 : కొత్త ఏడాదిని పురస్కరించుకొని 18 ఏళ్లుగా పేదలకు చీరలు, దస్తులు అందజేయటం ఎంతో అభినందనీయమని దేవరకద్ర ఎమ్మెల్యే జీ. మధుసూదన్‌రెడ్డి సతీమణీ జి.కవిత తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని న్యూ ఇయిర్ వేడుకల్లో భాగంగా శేఖర్ అధ్యక్ష తన పేద వృద్ధులు, వితంతువులకు, చీరలు, దుస్తుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఉన్నంతలో పేదలను ఆదుకోవటంలోనే నిజమైన సంతృప్తి కలుగుతుందని, సామాజిక, సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని తెలిపారు. ప్రతీ ఒక్కరు సేవా దృక్పథంతో మెలగాలని, యువత కూడా ఇలాంటి కార్యక్ర మాల్లో చరుకుగా పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంబీ సియోను చర్చి ఛైర్మన్ జి.మోషె, నాయకులు కో-ఆప్షన్ షైమూద్, బండి బషీర్, హరీష్, శాంసన్, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి జన్మదిన వేడుకలు

జడ్చర్ల, డిసెంబరు 31 : జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం జడ్చర్లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు అనిరుధ్‌రెడ్డి అభిమానులు రక్తదానం చేశారు. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా పట్టణంలోని శ్రీసత్యేశ్వర ఆశ్రమంలోని దివ్యాంగులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.

● ముఖ్యమంత్రిని కలిసిన అనిరుధ్‌రెడ్డి : తన జన్మదినం పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కను ఆదివారం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి కలిశారు. జన్మదినం జరుపుకుంటున్న అనిరుధ్ రెడ్డిని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులు వేర్వురుగా అభినందించారు.

● 3 నుంచి కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం : జడ్చర్ల నియోజకవర్గంలోని ఐదు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోని 1300 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి ప్రకటించారు. కుటుంబపరిస్థితులు, ఆర్థిక పరిస్థితుల కారణంగా కళశాలకు విద్యార్థులకు సక్రమంగా రావడంలేదని తెలిసిందని, ప్రస్తుతం పరీక్షలు సమీపిస్తున్న సందర్భంగా జనవరి 3వ తేదీ నుంచి కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు వెల్లడించారు.

● నవాబ్‌పేట : జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మండలంలోని కారుకొండ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు భూపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలోని పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు రామచంద్రయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలు స్వీట్లు పంచుకున్నారు. ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి జన్మదిన వేడుకలు



జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి



కారుకొండలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

● మిడ్జిల్ : ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ రబ్బాని, ఎంపీటీసీ గౌస్, నాయకులు అశోక్, మల్లికార్జున్‌రెడ్డి, సాయిలు, వెంకటయ్య, ఆంజిరెడ్డి, నాగరాజుగౌడ్, సత్యంగౌడ్, జహీర్, లక్ష్మారెడ్డి, పర్వతాలు, మల్లయ్యలతో పాటు తదితరులున్నారు.

● బాలానగర్ : మండలంలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి బర్త్‌డే వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచారు. నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, రఫీక్, శంకర్‌నాయక్, గోపాల్ నాయక్, దాసు నాయక్, వెంకటయ్యగౌడ్, రఘుయాదవ్, మహేష్‌యాదవ్, ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌కు కోడ్గల్ విద్యార్థులు

జడ్చర్ల, డిసెంబరు 31 : ఈ నెల 1 నుంచి 3వ తేదీ వరకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరిగే అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌కు జడ్చర్ల మండలం కోడ్గల్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఎంపికయ్యారు. డిసెంబరు 30న జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల అండర్-17 బాల, బాలికల హ్యాండ్‌బాల్ క్రీడ ఎంపికలు జరిగాయని, అందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 12 మంది కోడ్గల్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌కు ఎంపికయ్యారని తెలిపారు. పాఠశాలకు చెందిన నందిని, సరిత, శ్రీవాణి, కృష్ణవేణి, సంధ్య, సక్కురామ్, శ్రీను, పవన్, ప్రశాంత్, చరణ్, సురేశ్, విజయ్‌లు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

కెనరా బ్యాంక్
केनरा बैंक
Canara Bank
A Government of India Undertaking
Together We Can

కెనరా బ్యాంక్ ముత్యాల ముగ్గుల పోటీ
ఆంధ్రజ్యోతి
ABN

ముగ్గుల పోటీ జరుగు స్థలం:
మోడ్రన్ హైస్కూల్ (తెలంగాణ చౌరస్తా), మహబూబ్‌నగర్
సంప్రదించాల్సిన సెల్ నెంబర్లు: 9550227116, 9392513678

ముగ్గుల పోటీ జరుగు తేదీ :
జనవరి 7, ఆదివారం
సమయం: ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు.

జిల్లా బహుమతులు
మొదటి బహుమతి రూ.6000/-
రెండో బహుమతి రూ.4000/-
మూడో బహుమతి రూ.3000/-

నియమ నిబంధనలు
+ మహిళలు మాత్రమే పాల్గొనాలి.
+ చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి.
+ ముగ్గు రంగులు ఎవరికి వారే తెచ్చుకోవాలి.
+ ముగ్గు వేయడానికి గరిష్ఠ సమయం రెండు గంటలు మాత్రమే..

స్పాన్సర్:
తపస్ (టీపీయూఎస్), తక్షశిల విద్యాసంస్థ

కెనరా బ్యాంక్ केनरा बैंक Canara Bank Together We Can
కెనరా గృహ ఋణం 8.40%
సంతోషాల వసంతం, మీ ముంగిట
ప్రాసెసింగ్ మరియు డాక్యుమెంటేషన్ ఛార్జీలు మాఫీ
కెనరా వాహన ఋణం 8.70%
దరఖాస్తు చేయడానికి స్కాన్ చేయండి
www.canarabank.com 1800 1030

Powered By
AIMS INSTITUTES Peenya, Bangalore
PROGRAMMES OFFERED
MBA | MBA In France | PGDM | BBA | BBA (Aviation)
BCOM | MCOM | MFA (Financial Analysis) | DIPLOMA Swiss Professional Diplomas in Hospitality (Culinary / Food & Beverage / Rooms service)
BCA | MCA | BHM
MSW | PUC (PCMB/PCMC/CEBA)
AIMS Institutes: 1st Cross, 1st Stage, Peenya, Bangalore
AIMS Admissions Centre +91 81500 01994
www.theaims.ac.in/apply admission@theaims.ac.in

Real Partner
SWARGASEEMA SUKETANA
DTCP APPROVED
TS RERA P014000006315
KONDURG @SHADNAGAR (HYDERABAD)
DTCP & RERA APPROVED PLOTS
Ph: 9849012500
CALL US FOR FREE SITE VISIT



పడిపూజలో పాల్గొన్న మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్

అయ్యప్ప పడిపూజలో మాజీ మంత్రి

పాలమూరు, డిసెంబరు 31 : ఆదివారం జిల్లా కేంద్రం వీరన్నపేటలోని నీలకంఠ స్వామి దేవాలయం వద్ద భక్తులు ఏర్పాటుచేసిన అయ్యప్పపడిపూజలో మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో కాళ్ల రామచంద్రయ్య, కాళ్ల శ్రీనివాసులు, మిట్టి భరత్‌రామన్ అయ్యప్ప పడిపూజలో పాల్గొన్నారు.

నేడు అయ్యప్ప కొండపై మహాపడిపూజ

నవాబ్‌పేట, డిసెంబరు 31 : మండలంలోని యన్మనగండ్ల అయ్యప్ప కొండపై మహాపడిపూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గురుస్వాములు పల్లెగడ్డ జంగయ్య జుర్కి జనార్దన్, రవి, మరికంటి భరత్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉదయం పది గంటలకు ర్యాలీ బయలుదేరి యన్మనగండ్ల మీదుగా అయ్యప్ప కొండకు చేరుకుంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలి రావాలని వారు కోరారు.

హ్యాండ్ బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక



ఎంపికైన విద్యార్థులు

నవాబ్‌పేట, డిసెంబరు 31 : మండల కేంద్రంలోని కేజీబీవి పాఠశాలలో 9వ తరగతి చదవుతున్న ఇద్దరు విద్యార్థు ఈ నెల 1 నుండి 3 వరకు నిర్వహించి అండర్ 17 హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మాదవి, పీఈటి అర్చన తెలిపారు. పాఠశాల వి ద్యార్థులు అమూల్య, రాధిక మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించినట్లు తెలిపారు. విద్యార్థులు క్రీడల్లో రాణించాలని వారు ఆకాంక్షించారు.

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

చిన్నచింతకుంట, డిసెంబరు 31 : మండలంలోని ఆయా గ్రామాల్లో పాత సంవత్సరం 2023కు వీడ్కోలు పలికి, నూతన సంవత్సరం 2024కు స్వాగతం పలికారు. సాయంత్రం నుంచి గ్రామాల్లో బేకరీల్లో కేక్‌లు కొనేవారి సందడి నెలకొంది. అర్ధరాత్రి పాత ఏడాదికి వీడ్కోలు పలుకుతూ, కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. గ్రామాల్లో యువకుల కోలాహలం కన్పించింది.